

ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 21 శనివారం సంపుటి : 28 సంచిక : 299

# అన్నా ఆధ్వర్యంలో నేడు జగనన్న జన్మదిన వేడుకలు



**- క్రియాశీలక కార్యకర్తలకు దుస్తులు పంపిణీ**

**అన్నా రాంబాబు ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు**

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 20):

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి, వై ఎస్ ఆర్ సి పి అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నేడు నిర్వహించ నున్నారు. శనివారం ఉదయం 9.30 గంటలకు గడియారం స్తంభం సెంటర్ లో డాక్టర్ వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం జగనన్న 52 వ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కటింగ్ నిర్వహించ నున్నారు. ఉదయం 10.30 గంటల కు మార్కాపురం జిల్లా ఆస్పత్రిలో బాధిత రోగులకు పండ్లు,బ్రెడ్ తదితరాల పంపిణీ కార్య క్రమం నిర్వహిస్తారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, మాజి ప్రజా ప్రతినిధులు,కార్య కర్తలు,అన్ని శ్రేణులు, అభిమానులు,సోషల్ మీడియా సైనికులు, శ్రేయోభిలాషులు తరలి వచ్చి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు.

## దుస్తులు పంపిణీ...

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం జవహర్ నగ ర్ కాలనీ లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ క్రియాశీలక 2లో

# హెల్మెట్ తో ప్రాణం పదిలం

**- అవగాహన ర్యాలీ నిర్వహించిన పోలీసులు**



(అగ్ని న్యూస్,మార్కాపురం)

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలో డి.ఎస్.పి. యు .నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మోటార్ సైకిల్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన వీధులలో బైకులపై యువకులు హెల్మెట్లు 2లో

# జగనన్నకు ముందస్తు జన్మదిన వేడుకలు




**- భారీ కేక్ కట్ చేసిన అన్నా**

మాజీ ముఖ్యమంత్రి, పేద ప్రజల ఆత్మ బంధువు, సంక్షేమ పథకాల సృష్టికర్తజగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడు కలను పురస్కరించుకుని ముందస్తుగా మార్కాపురం వైకా పా కార్యాలయంలో సమన్వయ కర్త,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానుల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అభిమానులకు,పేదలకుదుస్తుల పంపిణీ

పార్టీ రాష్ట్ర నాయకులు,పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సౌజన్యంతో జగనన్న జన్మదినం సంద ర్భంగా నియోజకవర్గ పరిధిలోని పేదలకు దుస్తులను అన్నా రాంబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు షంషీర్ ఆలీబేగ్, ఇస్మాయిల్,పియల్పి యాదవ్,చాతరాజుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు

మొదటి పేజి తరువాయి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్20): ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం వైసీపీ అధినేత, మాజీ సి యం వై.యస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు పట్టణంలో వైయస్.ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం తన క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11గంటలకు యర్రగొండపాలెం లోని తన క్యాంప్ కార్యాలయంలో యర్రగొండపాలెంమండల వైసీపీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ కమిటీల నాయకులు, వివిధ విభాగాల వైసీపీ నాయకులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. కావున యర్రగొండపాలెం మండల వైసీపీ ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు,వైసీపీ నాయకులు, వైసీపీలోని వివిధ విభాగాల అధ్యక్షులు, వైసీపీ కార్యకర్తలు,పార్టీ అభిమానులు ఈ కార్యక్రమములలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అన్నా ఆధ్వర్యంలో నేడు జగనన్న జన్మదిన వేడుకలు

మొదటి పేజి తరువాయి

కార్యకర్తలకు,పేదలకు, పాత్రికేయులకు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రియతమ నేత జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, అలాగే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ తో ప్రాణం పదిలం

మొదటి పేజి తరువాయి

ధరించి భారీ ఎత్తున ర్యాలీ ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. డీఎస్పీ తో పాటు సిఐ సుబ్బారావు పోలీస్ అధికారులు స్వయంగా హెల్మెట్లు ధరించి బైకులను నడుపుతూ ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఎస్సై అంకమ్మరావు, పట్టణ ఎస్ఐ సైదుబాబు,రెండవ ఎస్సై డాక్టర్ రాజ మోహన్ రావు,ట్రాఫిక్ ఎస్ఐ అహరోన్ తదితరులు పాల్గొన్నారు.



## నాయుడుపల్లి లో రెవిన్యూ సదస్సు



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్20):

మండలంలోని నాయుడుపల్లిలో తహశీల్దార్ చిరంజీవి అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ జవ్వాజి రామాంజులరెడ్డి, డీలర్ కందుల శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటరెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భాష్యం ప్రీమియర్ లీగ్ లో మార్కాపురం విద్యార్థుల విజయ కేతనం




అగ్నిన్యూస్,మార్కాపురం (డిసెంబర్20):

ఒంగోలు శర్మ కళాశాలలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ పోటీలో ఒంగోలు1 బ్రాంచ్ మీద మార్కాపురం భాష్యం విద్యార్థులు రెండు పరుగుల తేడాతో అఖండ విజయాన్ని సాధించారు. ప్రకాశం జోన్ జెడ్ఈఓ పి శ్రీకృష్ణ గణేష్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కెవి నాగరాజు అధ్యక్షతన ఈ పోటీలను నిర్వహించారు. క్రికెట్ వ్యక్తికి మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి పట్టుదల,దృఢ సంకల్పాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ చాంప్స్ ఇంచార్జి యన్ హేమసుధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పరుగు పందెం లో సత్తా చాటిన ఎస్వికేపీ విద్యార్థిని



అగ్నిన్యూస్,కంభం(డిసెంబర్20):

ఉమ్మడి ప్రకాశంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల క్రీడా పోటీలు శుక్ర,శని వారాల్లో స్థానిక ఎస్ యూ వీ ఆర్ అండ్ ఎస్ ఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో జరుగుతున్నాయి.ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ ఏడు కళాశాలలకు చెందిన సుమారు 250 మంది పోటీల్లో పాల్గొన్నారు.బాలికలకు ఈత ముక్కల పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో, బాలురకు ఒంగోలు కళాశాల ఆవరణలో పోటీలు నిర్వహించారు.ఒంగోలు లో జరిగిన ఈ పోటిల్లో కంభం వాసవి కన్యకా పరమేశ్వరి పాలిటెక్నిక్ కళాశాల ఈసిఈ విభాగం విద్యార్థిని బి. స్వాతి సత్తా చాటింది. 100 మీట్లర్ల పరుగు పందెంలో మొదటి బహుమతిని కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ పోటీల్లో విజేతలు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సాయి బాబా రెడ్డి, ఈసిఈవిభాగం అధ్యాపకులు షేక్.సాజీద్,పర్యవేక్షకురాలు ఉదయకాంతి,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# లక్ష్మక్కపల్లెలో రెవెన్యూ సదస్సు






అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్20): మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో తహసిల్దార్ విజయభాస్కర్ అధ్యక్షతన విలేజ్ రెవెన్యూ అధికారి నాగూర్ షరీఫ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ముందుగా తహసిల్దార్ విజయభాస్కర్ వారి సిబ్బంది గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎస్సీ పాలెం లో ఉన్న నీటి ట్యాంకు గత కొన్ని నెలల నుండి పాచి పట్టి అపరిశుభ్రంగా ఉందని, ట్యాంకిని శుభ్రపరచిన దాఖలాలు లేవని, ఆ ట్యాంకులోని నీటిని నేటికీ అందరం తాగుతున్నామని, అలాగే పైపులైను పగిలి నీరు వృధాగా పోతున్న పట్టించుకున్న దాఖలా లేవని, స్మశాన వాటిక కి వెళ్లే రహదారిని మూసి వేశారని, మా సమస్యలు మీరే తీర్చాలంటూ తాసిల్దార్ ముందు వాపోయారు.అనంతరం రెవెన్యూ సదస్సులో పాల్గొని గ్రామ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ యూ విజయభాస్కర్ మాట్లాడుతూ ముటేషన్స్ కొరకు 9 అర్జీలు, అసైన్మెంట్ భూమి కొరకు 9 అర్జీలు, పోర్టింగ్ ఒక అర్జీ, రీప్లేస్మెంట్ ఒక అర్జీ, సర్వే ఒక అర్జీ మొత్తం 21 అర్జీలు వచ్చినవని, ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నత అధికారుల ఆదేశాలతో అర్జీలనుపరిష్కరించేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో ఈ చెన్నకేశవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ రెడ్డి, సర్వేయర్ జి.మనోహర్,కాసిం పీరా, జీవి రమేష్, టిడిపి నాయకులు వెలుగొండ రెడ్డి, తిరుపతి రెడ్డి, పేతురు, రైతులు తదితరులుపాల్గొన్నారు.

# చిన్నారికట్లలో రెవెన్యూ గ్రామసభ



అగ్నిన్యూస్,కొనకనమిట్ల (డిసెంబర్20):

మండలంలోని చిన్నారికట్ల గ్రామంలో తహసిల్దార్ ఆవుల సురేష్ అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముందుగా తహసిల్దార్ ఆవుల సురేష్ వారి సిబ్బంది గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో పాల్గొని గ్రామ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఆవుల సురేష్ మాట్లాడుతూ మొత్తం 23 అర్జీలు రాగా , 4 సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ రాజశేఖరరెడ్డి, రమేష్, దిలీప్, జానయ్య,సర్వేయర్స్ రవీంద్రా రెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రవితేజ, భాష, ఆర్ ఐ మహాదేవరెడ్డి, బరిగే బాలయ్య, కంది వెంకటరెడ్డి,లాయర్ ఉడుములు లక్ష్మీరెడ్డి,ఉడుముల దసరధ రామయ్య, నీటిసంఘం అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల అవగాహన కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్20):

విద్యాశాఖ అధికారి వారి ఉత్తర్వుల మేరకు గిద్దలూరు లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులచే మండల విద్యాశాఖ అధికారులు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో వినియోగదారులు తెలుసుకోవలసిన విషయాలపై ప్లకార్డులు, స్లోగన్ల రూపంలో గిద్దలూరు పట్టణ వాసులకు అవగాహన కల్పించడం జరిగింది. తదనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు వీరారెడ్డి, ఉపాధ్యక్షులు శివారెడ్డి, కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ డి. వెంకటేశ్వర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పగడ్బంది ఏర్పాట్లతో ముగిసిన ఎస్ఏ1 పరీక్షలు




- నిత్యం తనిఖీ చేసిన విద్యాశాఖాధికారులు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (డిసెంబర్ 20):

ఈ నెల 11నుండి మొదలైన సమ్మేటివ్ అసిస్మెంట్ పరీక్షలు20తో ముగిసినట్లు ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు. ప్రతీ రోజూ పోలీసు స్టేషన్ నుండి ఉదయం , మధ్యాహ్నం హెచ్ ఎం లకి ప్రశ్నా పత్రాలు అందజేజేసి. మొదటి సారిగా ఎస్ఏ 1 పరీక్షలు పకడ్బందీ గా జరిపినట్లు ఆయన చెప్పారు. శుక్రవారం స్థానిక ఎపి ట్రైబల్ రెసిడెన్షియల్ బాయ్స్ పాటశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. వెంటనే పేపర్ కరక్షన్ చేసి మార్కులుఆన్లైన్ చెయ్యాలని కోరారు.మల్లు నాయక్ జడ్పీ హెచ్ ఎస్ వీరబద్రాపురం పాటశాల ను విజిట్ చేసి మాట్లాడుతూ ఈ పరీక్షలను నిత్యం తనిఖీ చేసి సజావుగా నిర్వహించినట్లు తెలిపారు. సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమము లో హెచ్ ఎం పెద్ది రాజు, మంత్రు నాయిక్ ,సిఆర్పీ లు దుర్గారావు, కోటేశ్వర రావు,ఎల్లయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# 800 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్20):

మండలంలో శుక్రవారం ఎస్ టి ఎఫ్ సూపరింటెండెంట్ మదుబాబు, సీఐ బాల నరసింహ వారి సిబ్బంది, యర్రగొండపాలెం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి హెచ్.శ్రీనివాసులు,ఎస్సై యం వి క్రిష్ణ రావు వారి సిబ్బందితో కలిసి పుల్లలచెరువు మండలంలోని నరజాముల తాండ తూర్పు వైపు సుమారు3 కి.మీ దూరంలో అడవి చెట్ల మద్య 800 లీటర్ల నాటు సారాయి తయారీకి ఉపయోగపడు బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

# వాసవి విద్యానికేతన్ లో నేడు మెగా ఫుడ్ ఫెస్ట్

అగ్నిన్యూస్,మార్కాపురం (డిసెంబర్20):

స్థానిక వాసవి విద్యానికేతన్ నందు శనివారం మెగా ఫుడ్ ఫెస్ట్ నిర్వహించనున్నట్లు హెడ్మాస్టర్ కే రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 రకాల వంటకాలను విద్యార్థులు ప్రదర్శించనున్నారని అన్ని రకాల వంటకాలను ఒకే చోట వీక్షించడం చాలా అరుదు అని, ఇటువంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల లోని నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ మెగా ఫుడ్ ఫెస్ట్ ద్వారా పౌష్టిక విలువలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలుసుకొని ఆరోగ్యపరంగా సూచనలు చేసుకోవాలని ఆయన కోరారు.




# నేడు మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు




## - కార్యకర్తలకు ఇదే ఆహ్వానం
## - జడ్పీటీసీ సారె వెంకట నాయుడు

అగ్ని న్యూస్,కొమరోలు(డిసెంబర్ 20):

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నేడు అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు కొమరోలు జడ్పీటీసీ సారె వెంకట నాయుడు తెలిపారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొమరోలు మండల వైయస్సార్సిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు. కొమరోలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, పుల్లల చెరువు (డిసెంబర్ 20):

పుల్లల చెరువు మండలం మానేపల్లి గ్రామం లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి, ఎంఎల్ఏ తాటిపర్తి చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దేవుని యందు భయభక్తులు గలవారి కోరిక ఆయన నెర వేర్చును వారి మొర్ర ఆలకించి వారిని రక్షించును అని దేవుని యొక్క సందేశం రెండు మాటల్లో చెప్పిక్రైస్తవ సోదరులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి సతీమణి ఉడుముల అరుణమ్మ, ఎంపీపీ లాజర్, నాయుడు పాలెం సర్పంచ్ ఆవుల కోటి వీరారెడ్డి , చాపలమడుగు సర్పంచ్ సత్తి రెడ్డి, యాల్లారెడ్డి రోశిరెడ్డి,గడ్డం సుబ్బయ్య,కుందూరు ఉమామహేశ్వర రెడ్డి,మండల సచివాలయం కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, షర్మిల,ప్రసాద్ ,గ్రామ నాయకులు బసివిరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తెలుగు బాప్టిస్ట్ చర్చి లో సెమీ క్రిస్మస్ వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 20):

పట్టణం లోని తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి లో శుక్రవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి.దీనిలో రెవ. ఫిలిప్ కుల్దిప్ దోరపల్లిపాల్గొని సందేశం ఇచ్చారు.ఈ వేడుకల్లో సంఘ కాపరి,చర్చి ప్రెసిడెంట్,సెక్రటరి, ట్రెజరర్, వైస్ ప్రెసిడెంట్,జాయింట్ సెక్రటరీ, స్టాండింగ్ కమిటీ పెద్దలు,సంఘస్థులు, తదితరులు పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భం గా చర్చి మెంబర్ నార్నెపాటి చక్రవర్తి స్వరూప రాణి కుటుంబం తరుపు నుంచి మహిళలకు చీరలు పంపిణి చేయడం జరిగింది.

## నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 20):

పట్టణం లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నేటి సాయంత్రం ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కునాల్,ఆనంద్ లు తెలిపారు. శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 15 సంవత్సరాలు నిండిన వారు పాల్గొనవచ్చని వారు తెలిపారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం






# జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన కనిగిరి డిఎస్పీ




అగ్ని న్యూస్,కనిగిరి (డిసెంబర్ 20):

సాధారణ బదిలీలలో భాగంగా కనిగిరి కి బదిలీపై వచ్చిన డిఎస్పీ యం మహేశ్వరరావు, శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.కనిగిరి సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీ కి ఎస్పీ దామోదర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, సబ్-డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాల కట్టడి,సైబర్ నేరాలపై అవగాహన, ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల పలు సూచనలు చేశారు.

